క్లుప్తంగా

లోక్ అదాలత్ విజయవంతం చేయండి



గుడివాడ టౌన్: కేసుల పరిష్కారం కోసం ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్న నేషనల్ లోక అదాలత్‌ను విజయవంతం చేయాలని 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం కోరారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో శుక్రవారం పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ అదాలత్ నిర్వహిస్తున్నామని, సాధ్యమైనన్ని కేసులు పరిష్కరించేందుకు కావాల్సిన విధానాలు పరిశీలించాలన్నారు. ఇరు వర్గాలు రాజీపడే కేసులు గుర్తించి, కక్షిదారులతో చర్చించాలన్నారు. ఇందుకు న్యాయవాదులు సైతం సహకరించాలని కోరారు. సీనియర్ సివిల్ జడ్జి ఎస్.వాసుదేవ్, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి.గాయత్రి, డీఎస్పీ ధీరజ్ వినీల్, వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు, ఎస్ఐలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



పమిడిముక్కల: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని గోగినేనిపాలెం హైస్కూల్ హెచ్‌ఎం తమ్మన వేణుగోపాలరావు, విశ్రాంత హెచ్‌ఎం హసన్ అమ్మద్ పేర్కొన్నారు. అగినపర్రు హైస్కూల్లో సోషల్ టీచర్‌గా పనిచేస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన మీర్జా అబు సిబ్‌తైన్‌ను పాఠశాల విద్యాకుటుంబం తరపున ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం ఫణికుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్ అసోసియేషన్ ఎన్నిక



కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలం కూచిపూడిలోని కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదర పాలకవర్గ సభ్యుల ఎన్నికను శుక్రవారం కూచిపూడిలోని సీతామహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. పాలకవర్గ ప్రెసిడెంట్‌గా బోడవరపు యోగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ బాబు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల శ్రీరాములు, కోశాధికారిగా మురళీ కృష్ణ భగవాన్‌తో పాటు వర్కింగ్ కమిటీ చైర్మన్‌గా ఎంవీఎస్‌వీ ప్రసాద్ ఎన్నికయ్యారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



నిమ్మకూరు(పామర్రు): ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు డిపార్టుమెంట్ ఆఫీసర్ శాంభవి పేర్కొన్నారు. మండలంలోని నిమ్మకూరు ఏపీఆర్ జేసీ కళాశాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం నుంచి పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో నిమ్మకూరులో 133 మంది విద్యార్థులు పరీక్షల రాయనున్నట్లు తెలిపారు. పామర్రు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో 320 మంది పరీక్షకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. నిమ్మకూరు కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

పామర్రు: రంజాన్ ప్రారంభం సందర్భంగా శుక్రవారం జమాత్ ఇస్లామి హింద్ పామర్రు శాఖ వారి ఆధ్వర్యంలో పేదలకు, వితంతువులకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ తోఫాలో 5కేజీల బియ్యం, 5 కేజీల గోధుమ పిండి, కేజీ రిఫైండ్ ఆయిల్, కేజీ చెక్కర, కేజీ ఉల్లిపాయలు, కేజీ కందిపప్పు, పావు కేజీ చింతపండు, 100 గ్రాముల టీ పొడిలు ఉన్నాయి. జమాత్ ఇస్లామి హింద్ పామర్రు శాఖ సభ్యులు అబ్దుల్లా ఉమ్రి, యూనుస్, మున్వర్, కార్యకర్తలు అమీర్, ఇబ్రహీం, షరీఫ్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో పోలరాజు డ్రెయిన్ వంతెన

- దాదాపు అర్ధశతాబ్దం క్రితం నిర్మాణం
- ఇబ్బందులు పడుతున్న సమీప గ్రామాల ప్రజలు
- పంచాయతీరాజ్, డ్రెయినేజీ శాఖల సమన్వయ లోపం
- కనీస మరమ్మతులకు నోచుకోని వంతెన



పాడైపోయిన పోలరాజ్ డ్రెయిన్ వంతెన పైభాగం

మండవల్లి: మండల పరిధిలోని ప్రత్తిపాడు–తక్కెళ్లపాడు గ్రామాల నడుమ ఉన్న పోలరాజ్ డ్రెయిన్ పూర్తిగా దెబ్బతింది. సుమారు 45 సంవత్సరాల క్రితం ఈ వంతెన నిర్మించారు. అప్పటి నుంచి అధికారులు దీని ఆలనా పాలన చూడకపోవడంతో ఇది అస్తవ్యస్తంగా మారింది. వంతెన అడుగు భాగాన ఉన్న ఖానాలు దెబ్బతిన్నాయి. వంతెన పైభాగం పాడైపోయింది. ఒక వైపు వంతెన అంచు విరిగిపోయింది. ఈ డ్రెయిన్ కొల్లేరులో కలుస్తుంది. డ్రెయిన్‌లో భారీగా నీరు చేరితే సమీప గ్రామాలైన కాకతీయ నగర్, పులపర్రు, నుచ్చుమిల్లి, తక్కెళ్లపాడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డ్రెయిన్‌ను అభివృద్ధి చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ వంతెన విషయమై డ్రెయినేజీ అధికారి కుమార్‌ను వివరణ కోరగా అది తమ పరిధిలోది కాదని మరమ్మతులు చేయడానికి తమకు వీలుపడదన్నారు. పంచాయతీరాజ్ ఏఈ నానీని వివరణ కోరగా రోడ్డు తమ శాఖదే కాని డ్రెయిన్‌తో తమకు సంబంధం లేదన్నారు. గ్రాంట్ వస్తే వంతెన మరమ్మతులు చేస్తామని తెలిపారు.

45 సంవత్సరాల క్రితం నిర్మించారు



పోలరాజ్ డ్రెయిన్ 45 సంవత్సరాల క్రితం నిర్మించారు. అప్పటి నుంచి దీని ఆలనా పాలనా చూసిన వారెవరూ లేరు. ఈ కారణంగా డ్రెయిన్ సమీప గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా డ్రెయిన్‌ను అభివృద్ధి చేసి, ఆయా గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి.

–బేతపూడి ఏషేబురాజు, సర్పంచ్, ప్రత్తిపాడు

డ్రెయిన్‌ను అభివృద్ధి చేయాలి



డ్రెయిన్ అస్తవ్యస్తంగా ఉండటంతో పొంగినపుడు నీరు గ్రామాల్లోకి చేరుతోంది. ఈ కారణంగా రాకపోకలకు సైతం అంతరాయం ఏర్పడుతోంది. డ్రెయిన్ బాగు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.

–వి.ఐజక్, తక్కెళ్లపాడు

టైలర్ వృత్తినే నమ్ముకుని జీవనం



పామర్రులో హువే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న టైలర్స్ యూనియన్ నాయకులు



కైకలూరులో హువే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దర్జీలు

పామర్రు: తాము టైలర్ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని ఆ సంఘ నాయకుడు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హువే స్థూపం వద్ద టైలర్స్ డే శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. అయితే తమకు టైలర్ వృత్తి తప్ప వేరే పనులు రాకపోవడంతో కుటుంబం గడవక పోయినా ఇదే వృత్తిలో ఉంటున్నామన్నారు. అసోసియేషన్ జిల్లా నాయకులు మాణిక్యాలరావు, అధ్యక్షుడు కిషోర్‌బాబు, మాజీ అధ్యక్షుడు బాజాని తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక టైలర్స్ స్ట్రీట్‌లో టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఎగురవేశారు. కుట్టుమిషన్ కనిపెట్టిన హువే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజరు, కార్యదర్శి జె. శ్రీనివాసరావు, కోశాధికారి ఎం.మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంటాడలో..

పమిడిముక్కల: మంటాడ సెంటర్‌లో టైలర్స్‌డేను శుక్రవారం నిర్వహించారు. కెనరా బ్యాంక్ మేనేజర్ వీరవల్లి నాగార్జున పతాకావిష్కరణ చేశారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పులి శ్రీనివాసరావు కుట్టుమిషన్ సృష్టికర్త హువే చిత్రపటానికి నివాళులర్పించారు. టైలర్లు రామస్వామి, రషీద్, నాగరాజు, అస్మ, గీతా, కరీమున్నీసా, స్వప్న, శైలజ పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: టైలర్స్ కుటుంబాలకు 50 సంవత్సరాలకు పింఛను అందించాలని దర్జీలు ప్రభుత్వాన్ని కోరారు. కైకలూరులో రజకుల కమ్యూనిటీ హాల్లో శుక్రవారం టైలర్స్ డేను నిర్వహించారు. ముందుగా కుట్టుమిషన్ సృష్టికర్త హువే చిత్ర పటానికి నివాళులర్పించారు. సీనియర్ టైలర్స్ ఎండీ. ఉస్మాన్, శ్యామలరావు, బత్తిన రాంబాబు, గంగరాజు, తాతారావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

కైకలూరు పట్టణ నూతన టైలర్స్ కార్యవర్గ ఎన్నికల నిర్వహించారు. అధ్యక్షుడిగా మహమ్మద్ జానీ, ఉపాధ్యక్షురాలిగా ముంగర మయూరీ, సెక్రటరీగా టి.శంకర్, జాయింట్ సెక్రటరీగా రెడ్డి ముసలయ్య, ట్రెజరర్‌గా జి.గోపి ఎన్నికయ్యారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి సెంటర్‌లో టైలర్స్ డేను పురస్కరించుకుని శుక్రవారం స్థానికంగా దర్జీలు టైలర్స్ పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. శ్రీహరిపురంలో టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘ నాయకులు పలువురు మాట్లాడుతూ రోజురోజుకూ ఆదరణ తగ్గిపోతున్న దర్జీ వృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: పనులు లేక ఇబ్బందులుపడుతున్న టైలర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ యూనియన్ మండల అధ్యక్షుడు ఆకురాతి సూర్యప్రకాశరావు కోరారు. గుడ్లవల్లేరులో టైలర్స్ డే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. టైలర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకే సైన్స్ ఫెయిర్



పామర్రు ఏఎస్ఎం హైస్కూల్లో సైన్స్ ప్రాజెక్టులను తిలకిస్తున్న ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి



చింతపాడులో సైన్స్ ఉపాధ్యాయులను సత్కరించిన హెచ్‌ఎం



గుడివాడలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు



కైకలూరు జాగృతి స్కూల్లో సైన్స్ ప్రాజెక్టులను తిలకిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు



గుడ్లవల్లేరులో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

పామర్రు: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయని పద్మశ్రీ ఘంటసాల కళాపీఠం అధ్యక్ష కార్యదర్శులు కాటూరి వెంకట మురళీకృష్ణ, నందిపాటి హేమంత్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక హితమ్ పాఠశాల్లో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్స్‌డే వేడుకల్లో వారు మాట్లాడారు. హెచ్‌ఎం హేమంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మీ, తనూజ, దేవి పాల్గొన్నారు.

- ఏఎస్ఎం హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్సుడేలో ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి, హెచ్‌ఎం శామ్యూల్, ఉపాధ్యాయుడు రహమతుల్లా పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ: విద్యార్థులందరూ పరిశీలన, పరిశోధన దృక్పథంతో విద్యలో ముందుకు కొనసాగాలని వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి సూచించారు. కళాశాల ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి కేఆర్ మంజుల, ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ కృష్ణమోహన్, ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ కృష్ణారావు, కరుణశ్రీ పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: చింతపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ నమూనాల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు బి.శారదారాణి, డీవీ రవికుమార్, కె.శంకరరావు, పి.మధుమతిను హెచ్‌ఎం కేఎస్ఎస్ఆర్ ఆంజనేయులు సత్కరించారు.

కానుకొల్లు హైస్కూల్లో..

మండలంలోని కానుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శనివారం సైన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు కురెళ్ల శ్యాంప్రసాద్, వల్లూరి భాగ్యకుమారి పర్యవేక్షణలో క్విజ్ ప్రోగ్రాం నిర్వహించారు. విజేతలకు హెచ్‌ఎం మాధవ్‌కుమార్ బహుమతులు అందజేశారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక విద్యాలయ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో జరిగిన సైన్స్‌డే ప్రదర్శనను ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ సభ్యులు తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యాలయ డైరక్టర్ బొప్పన విజయభాస్కర్, క్లబ్ అధ్యక్షుడు కె.రామారావు, కార్యదర్శి డి. శ్రీనివాసరావు, కోశాధికారి సీహెచ్ రామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు. స్థానిక మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. స్థానిక ఏఎన్నార్ కళాశాల్లో నిర్వహించిన సైన్స్‌డేలో జియో ఇన్‌ఫో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ బి. సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ధార్మిక ఉపన్యాసం చేశారు.

సైన్స్ పరిశోధనలు అవసరం

కైకలూరు: మానవ జాతి పురోగమనానికి సైన్స్ పరిశోధనలు ఎంతో అవసరమని వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీలత చెప్పారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కాలేజీలో శుక్రవారం నిర్వహించారు. కాలేజీ రెయిన్‌బో సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డీఎన్నార్ అటానమస్ కాలేజి భౌతికశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ ఎంవీఎస్ ప్రసాద్ హాజరయ్యారు. వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ ప్రకాష్, అధ్యాపకులు పాల్ దివాకర్, జాలబాబు, ఇమ్మానియేలు, సంధ్య, రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అప్సా ఆధ్వర్యంలో..

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ డెమాక్రాటిక్ (అప్సా) ఆధ్వర్యంలో కైకలూరు జాగృతి స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో శుక్రవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు ప్రారంభించారు. అప్సా రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపూడి మోహనరావు, ఎంఈఓ డి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: స్థానిక ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్లో సైన్స్ డేను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చెన్నై సి.బి.ఎ స్.ఈ అండర్ సెక్రటరీ జంగం సునీల్‌కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. 2025లో భారత ప్రభుత్వం సైన్స్ డే థీమ్ 'ఎంపవరింగ్ ఆఫ్ ఇండియన్ యూత్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ ఇన్ సైన్స్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్' గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కొడాలి వెంకట కృష్ణారావు, హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జంగం మోహనరావు, స్కూల్ ప్రిన్సిపాల్ సాతులూరి లీనా, వైస్ ప్రిన్సిపాల్ జి.సత్యబాబు, సైన్స్ టీచర్స్ సి.హెచ్. వెంకటలక్ష్మి, జి.జ్యోతి, జె.నాగార్జున, ఫిబే, ఆర్. లక్ష్మి సాయి కుమారి, ఆషాఅజిత్, బి.ఇంద్రాక్షి పాల్గొన్నారు.

బడ్జెట్ అంతా అంకెల గారడీ

వైఎస్సార్ సీపీ రాష్ట్రఅధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్



పామర్రు: సంపద సృష్టిస్తా.. పేద ప్రజలకు పంచిపెడతా అని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ కేవలం కూటమి నాయకుల జేబులు నింపుకోవడానికి మాత్రమే పని చేసేలా ఉందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ విమర్శించారు. శుక్రవారం పామర్రులోని కార్యాలయంలో కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ రూ.3.22 లక్షల కోట్ల బడ్జెట్ అంతా అంకెల గారడీ మాత్రమేనన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు అగ్రతాంబూలం అని కూటమి సర్కార్ చెబుతున్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపులలో మాత్రం సంక్షేమ పథకాలకు సరైన కేటాయింపులు లేకుండా పేద ప్రజలను మోసం చేసిందన్నారు. అందరికీ తల్లికి వందనం కాక కొందరికే అన్నట్లు కేటాయింపులున్నాయన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు అనేక పథకాలకు కేటాయింపుల్లో భారీ కోత విధించిందన్నారు. కక్ష పూరిత రాజకీయాలు డైవర్షన్ పాలిటిక్స్ మీదపెట్టిన శ్రద్ధ కొంచెం బడ్జెట్‌పై పెట్టి ఉంటే రాష్ట్రంలోని పేదలకు కొంతైనా న్యాయం జరిగేదని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ముదినేపల్లి రూరల్: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కోమర్రులో జరిగింది. గ్రామానికి చెందిన తిరుమలశెట్టి రామకృష్ణ(38) రొయ్యల చెరువు సాగు చేసేవాడు. గురువారం రాత్రి ఏరియేటర్ల మోటార్లు ఆన్ చేయడానికి వెళ్లి విద్యుదాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రామకృష్ణకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన కూరాడ వాసులు



ఆందోళన చేస్తున్న కూరాడ వాసులు

గుడ్లవల్లేరు: కూరాడ లాకు దిగువ ప్రాంత వాసులు తమకు తాగునీరు అందటం లేదంటూ శుక్రవారం రోడ్డెక్కి ఆందోళన చేశారు. 20రోజులుగా తమకు తాగునీరు అందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు తాగునీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, గిరడ లక్ష్మి, మోటేపల్లి స్వామి, మేడిశెట్టి కుమారి, కేతరాజు రత్నకుమారి, మేడిశెట్టి శ్యామలరావు, మోటేపల్లి బేబీ, నాగ ప్రియ, ధనలక్ష్మి, ప్రభావతి, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపై ప్రత్యేక శ్రద్ధ



గుడ్లవల్లేరు: మండలంలో పారిశుద్ధ్యాన్ని మెరుగు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు జిల్లా బీసీ సంక్షేమాధికారి, మండల ప్రత్యేకాధికారి జి.రమేష్ అన్నారు. గుడ్లవల్లేరు పంచాయతీ పరిధిలో శానిటేషన్‌పై శుక్రవారం ఆయన పరిశీలన చేశారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీడీఓ టి.విజయసారథి, గ్రామ కార్యదర్శి నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

సోషల్ మీడియా రుగ్మతలను అధిగమించాలి

కైకలూరు: సమాజంలో సోషల్ మీడియా వినియోగం మంచితో పాటు అనేక రుగ్మతలకు కారణమవుతుందని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు పేర్కొన్నారు. ఆలపాడు అంగన్‌వాడీ సెంటర్లో రెండు సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు సోషల్ మీడియా వినియోగం, మత్తు పదార్థాల వాడకం వలన కలిగే నష్టాలపై నీతోడు ఇంటిగ్రేటివ్ కౌన్సెలింగ్ సెంటర్, డాన్ బాస్కో నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో ఒక రోజు వర్క్‌షాప్ శుక్రవారం నిర్వహించారు. శేఖర్‌బాబు మాట్లాడుతూ సోషల్ మీడియాకు బానిసలై జూదం, సైబర్, ఆన్‌లైన్ గేమ్‌లకు అనేక మంది బానిసలవుతున్నారన్నారు. ఈ రకమైన సమస్యలకు ఏలూరు జిల్లా నూజివీడు మండలం పొలసానపల్లిలో ఏర్పాటు చేసిన బోస్కో డీ అడిక్షన్ కేంద్రం ఉచిత సేవలు అందిస్తోందన్నారు. వివరాలకు 94904 92020లో సంప్రదించాలని కోరారు.

అక్రమ రిజిస్ట్రేషన్లకు కేరాఫ్..

మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

మొవ్వ: అక్రమ రిజిస్ట్రేషన్లకు మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిలయంగా మారిందన్న విమర్శలు మండలంలో చక్కర్లు కొడుతున్నాయి. వివరాల్లోకి వెళితే రాజధాని ప్రాంతం మంగళగిరి నుంచి బందరు వరకు అక్రమ రిజిస్ట్రేషన్లు మొవ్వ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రధానంగా మొవ్వ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నంబర్ 932/2025లో మంగళగిరి మండలంలోని కురగల్లుగ్రామానికి చెందిన సర్వే నంబర్ 25లోని 1000 చదరపు గజాల భూమిపై అక్రమ రిజిస్ట్రేషన్, తర్వాత గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ రద్దు జరిగాయి. సేకరించిన వివరాల మేరకు ఈ స్థలానికి నిజమైన యజమాని తోట వెంకటేశ్వరరావు నాలుగేళ్ల క్రితం మరణించాడు. అతని ఆస్తిపై కన్నేసిన చందు సుధాకర్ అనే వ్యక్తి దొంగ ఆధార్ కార్డు సృష్టించాడు. తానే తోట వెంకటేశ్వరరావుని అంటూ ఆ ఆస్తిని కె.నాగేశ్వరరెడ్డికి ఈ నెల 20న జీపీఏ(జనరల్ పవర్ ఆఫ్ అథారిటీ) ఇస్తూ రిజిస్ట్రేషన్ చేశారు. తోట వెంకటేశ్వరరావు భార్య స్థానికుల సాయంతో మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో గత నెల 25వ తేదీ రాత్రి 10గంటల సమయంలో రిజిస్ట్రేషన్‌ను హడావుడిగా రద్దు చేశారు. ఇదిలా ఉండగా మంగళగిరి పరిధిలోని వెంగపూడికి చెందిన 1170 చదరపు గజాల స్థలంపై దస్తావేజు నంబరు 934/2025లో కూడా ఇదే రకమైన అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండు రిజిస్ట్రేషన్లలో యజమానుల ఆధార్ కార్డులు మార్పులు చేసి తప్పుడు ఆధార్ కార్డులు జతపరిచినా రిజిస్ట్రేషన్ సమయంలో చేసే ఆధార్ అథెంటికేషన్‌లో యజమానుల పేర్లు బదులుగా చందు సుధాకర్, అద్దంకి శ్రీనివాస్ వివరాలు వెల్లడయ్యాయి. అయినా రిజిస్ట్రేషన్ జరగాయి. ఈ రెండు రిజిస్ట్రేషన్లు గంటల వ్యవధిలో జరగడం వీటికి సాక్షులు ఒక్కరే కావడం గమనార్హం. ఆధార్ నమోదు నిర్ణీత లక్ష్యాలను పాటించకుండా మోస పూరిత విధానాలతో ఇటువంటి అక్రమ రిజిస్ట్రేషన్లు మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్నాయని తెటతెల్లమైంది. ఇదిలా ఉంటే ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్లు ఆ కార్యాలయ పరిధిలో మరిన్ని జరిగినట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. దీనిపై సబ్ రిజిస్ట్రార్ ఎ.సత్యనారాయణను వివరణ కోరగా ప్రభుత్వ రెవెన్యూ కోసమే రిజిస్ట్రేషన్లు చేశామే తప్ప మరొకటి లేదని వెల్లడించారు.

క్లుప్తంగా

లోక్ అదాలత్ విజయవంతం చేయండి



గుడివాడ టౌన్: కేసుల పరిష్కారం కోసం ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్న నేషనల్ లోక అదాలత్‌ను విజయవంతం చేయాలని 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం కోరారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో శుక్రవారం పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ అదాలత్ నిర్వహిస్తున్నామని, సాధ్యమైనన్ని కేసులు పరిష్కరించేందుకు కావాల్సిన విధానాలు పరిశీలించాలన్నారు. ఇరు వర్గాలు రాజీపడే కేసులు గుర్తించి, కక్షిదారులతో చర్చించాలన్నారు. ఇందుకు న్యాయవాదులు సైతం సహకరించాలని కోరారు. సీనియర్ సివిల్ జడ్జి ఎస్.వాసుదేవ్, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి.గాయత్రి, డీఎస్పీ ధీరజ్ వినీల్, వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు, ఎస్ఐలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



పమిడిముక్కల: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని గోగినేనిపాలెం హైస్కూల్ హెచ్ఎం తమ్మన వేణుగోపాలరావు, విశ్రాంత హెచ్ఎం హసన్ అమ్మద్ పేర్కొన్నారు. అగినపర్రు హైస్కూల్లో సోషల్ టీచర్‌గా పనిచేస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన సోషల్ టీచర్ మీర్జా అబుసిబ్‌తైన్‌ను పాఠశాల విద్యాకుటుంబం తరపున ఘనంగా సత్కరించారు. హెచ్ఎం ఫణికుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్ అసోసియేషన్ ఎన్నిక



కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలం కూచిపూడిలోని కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐదర పాలకవర్గ సభ్యుల ఎన్నికను శుక్రవారం కూచిపూడిలోని సీతామహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. పాలకవర్గ ప్రెసిడెంట్‌గా బోడవరపు యోగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ బాబు, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల శ్రీరాములు, కోశాధికారిగా మురళీ కృష్ణ భగవాన్‌తో పాటు వర్కింగ్ కమిటీ చైర్మన్‌గా ఎంవీఎస్‌వీ ప్రసాద్ ఎన్నికయ్యారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



నిమ్మకూరు(పామర్రు): ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు డిపార్టుమెంట్ ఆఫీసర్ శాంభవి పేర్కొన్నారు. మండలంలోని నిమ్మకూరు ఏపీఆర్‌జేసీ కళాశాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం నుంచి పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో నిమ్మకూరులో 133 మంది విద్యార్థులు పరీక్షల రాయనున్నట్లు తెలిపారు. పామర్రు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో 320 మంది పరీక్షకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. నిమ్మకూరు కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



పామర్రు: రంజాన్ ప్రారంభం సందర్భంగా శుక్రవారం జమాత్ ఇస్లామి హింద్ పామర్రు శాఖ వారి ఆధ్వర్యంలో పేదలకు, వితంతువులకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ తోఫాలో 5కేజీల బియ్యం, 5 కేజీల గోధుమ పిండి, కేజీ రిఫైండ్ ఆయిల్, కేజీ చెక్కర, కేజీ ఉల్లిపాయలు, కేజీ కందిపప్పు, పావు కేజీ చింతపండు, 100 గ్రాముల టీ పొడిలు ఉన్నాయి. జమాత్ ఇస్లామి హింద్ పామర్రు శాఖ సభ్యులు అబ్దుల్లా ఉమ్రి, యూనుస్, మున్వర్, కార్యకర్తలు అమీర్, ఇబ్రహీం, షరీఫ్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ముదినేపల్లి రూరల్: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు ఉల్లంకి నాంచారయ్య కోరారు. ముదినేపల్లిలో శుక్రవారం మాట్లాడుతూ గుర్తింపు కార్డులు ఉండడంవల్ల అన్నదాత సుఖీభవ పేరుతో ఆర్థిక సాయం పొందే అవకాశం ఉంటుందన్నారు.

శిథిలావస్థలో పోలరాజు డ్రెయిన్ వంతెన

- దాదాపు అర్ధశతాబ్దం క్రితం నిర్మాణం
- ఇబ్బందులు పడుతున్న సమీప గ్రామాల ప్రజలు
- పంచాయతీరాజ్, డ్రెయినేజీ శాఖల సమన్వయ లోపం
- కనీస మరమ్మతులకు నోచుకోని వంతెన



పాడైపోయిన పోలరాజ్ డ్రెయిన్ వంతెన పైభాగం

మండవల్లి: మండల పరిధిలోని ప్రత్తిపాడు-తక్కెళ్లపాడు గ్రామాల నడుమ ఉన్న పోలరాజ్ డ్రెయిన్ పూర్తిగా దెబ్బతింది. సుమారు 45 సంవత్సరాల క్రితం ఈ వంతెన నిర్మించారు. అప్పటి నుంచి అధికారులు దీని ఆలనా పాలన చూడకపోవడంతో ఇది అస్తవ్యస్తంగా మారింది. వంతెన అడుగు భాగాన ఉన్న ఖానాలు దెబ్బతిన్నాయి. వంతెన పైభాగం పాడైపోయింది. ఒక వైపు వంతెన అంచు విరిగిపోయింది. ఈ డ్రెయిన్ కొల్లేరులో కలుస్తుంది. డ్రెయిన్‌లో భారీగా నీరు చేరితే సమీప గ్రామాలైన కాకతీయ నగర్, పులపర్రు, నుచ్చుమిల్లి, తక్కెళ్లపాడు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు డ్రెయిన్‌ను అభివృద్ధి చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ వంతెన విషయమై డ్రెయినేజీ అధికారి కుమార్‌ను వివరణ కోరగా అది తమ పరిధిలోది కాదని మరమ్మతులు చేయడానికి తమకు వీలుపడదన్నారు. పంచాయతీరాజ్ ఏఈ నానీని వివరణ కోరగా రోడ్డు తమ శాఖదే కాని డ్రెయిన్‌తో తమకు సంబంధం లేదన్నారు. గ్రాంట్ వస్తే వంతెన మరమ్మతులు చేస్తామని తెలిపారు.

45 సంవత్సరాల క్రితం నిర్మించారు



పోలరాజ్ డ్రెయిన్ 45 సంవత్సరాల క్రితం నిర్మించారు. అప్పటి నుంచి దీని ఆలనా పాలనా చూసిన వారెవరూ లేరు. ఈ కారణంగా డ్రెయిన్ సమీప గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా డ్రెయిన్‌ను అభివృద్ధి చేసి ఆయా గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి.

–బేతపూడి ఏషేబురాజు, సర్పంచ్, ప్రత్తిపాడు

డ్రెయిన్‌ను అభివృద్ధి చేయాలి



డ్రెయిన్ అస్తవ్యస్తంగా ఉండటంతో పొంగినపుడు నీరు గ్రామాల్లోకి చేరుతోంది. ఈ కారణంగా రాకపోకలకు సైతం అంతరాయం ఏర్పడుతోంది. డ్రెయిన్ బాగు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.

–వి.ఐజక్, తక్కెళ్లపాడు

సృజనాత్మకతను వెలికితీసేందుకే సైన్స్ ఫెయిర్



పామర్రు ఏఎస్ఎం హైస్కూల్లో సైన్స్ ప్రాజెక్టులను తిలకిస్తున్న ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి



చింతపాడులో సైన్స్ ఉపాధ్యాయులను సత్కరించిన హెచ్ఎం



గుడివాడలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు



కైకలూరు జాగృతి స్కూల్లో సైన్స్ ప్రాజెక్టులను తిలకిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు



గుడ్లవల్లేరులో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

పామర్రు: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయని పద్మశ్రీ ఘంటసాల కళాపీఠం అధ్యక్ష కార్యదర్శులు కాటూరి వెంకట మురళీకృష్ణ, నందిపాటి హేమంత్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక హితమ్ పాఠశాల్లో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్స్‌డే వేడుకల్లో వారు మాట్లాడారు. హెచ్ఎం హేమంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మీ, తనూజ, దేవి పాల్గొన్నారు.

- ఏఎస్ఎం హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన జాతీయ సైన్సుడేలో ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి, హెచ్ఎం శామ్యూల్, ఉపాధ్యాయుడు రహమతుల్లా పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ: విద్యార్థులందరూ పరిశీలన, పరిశోధన దృక్పథంతో విద్యలో ముందుకు కొనసాగాలని వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి సూచించారు. కళాశాల ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి కేఆర్ మంజుల, ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ కృష్ణమోహన్, ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ కృష్ణారావు, కరుణశ్రీ పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: చింతపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ నమూనాల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు బి.శారదారాణి, డీవీ రవికుమార్, కె.శంకరరావు, పి.మధుమతిను హెచ్ఎం కేఎస్ఎస్ఆర్ ఆంజనేయులు సత్కరించారు.

కానుకొల్లు హైస్కూల్లో..

మండలంలోని కానుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శనివారం సైన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు కుర్రెళ్ల శ్యాంప్రసాద్, వల్లూరి భాగ్యకుమారి పర్యవేక్షణలో క్విజ్ ప్రోగ్రాం నిర్వహించారు. విజేతలకు హెచ్ఎం మాధవ్‌కుమార్ బహుమతులు అందజేశారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక విద్యాలయ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో జరిగిన సైన్స్‌డే ప్రదర్శనను ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ సభ్యులు తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యాలయ డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్, క్లబ్ అధ్యక్షుడు కె.రామారావు, కార్యదర్శి డి. శ్రీనివాసరావు, కోశాధికారి సీహెచ్ రామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు. స్థానిక మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. స్థానిక ఏఎన్నార్ కళాశాల్లో నిర్వహించిన సైన్స్‌డే లో జియో ఇన్ఫో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ బి. సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ధార్మిక ఉపన్యాసం చేశారు.

సైన్స్ పరిశోధనలు

కైకలూరు: మానవ జాతి పురోగమనానికి సైన్స్ పరిశోధనలు ఎంతో అవసరమని వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీలత చెప్పారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కాలేజీలో శుక్రవారం నిర్వహించారు. కాలేజీ రెయిన్‌బో సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డీఎన్నార్ అటానమస్ కాలేజి భౌతికశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ ఎంవీఎస్ ప్రసాద్ హాజరయ్యారు. వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ ప్రకాష్, అధ్యాపకులు పాల్ దివాకర్, జాలబాబు, ఇమ్మానియేలు, సంధ్య, రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అప్సా ఆధ్వర్యంలో..

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ డెమాక్రాటిక్ (అప్సా) ఆధ్వర్యంలో కైకలూరు జాగృతి స్కూల్లో సైన్స్ ఎక్స్‌పో శుక్రవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు ప్రారంభించారు. అప్సా రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపూడి మోహనరావు, ఎంఈఓ డి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: స్థానిక ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్లో సైన్స్ డేను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చెన్నై సి.బి.ఎస్.ఈ అండర్ సెక్రటరీ జంగం సునీల్‌కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. 2025లో భారత ప్రభుత్వం సైన్స్ డే థీమ్ 'ఎంపవరింగ్ ఆఫ్ ఇండియన్ యూత్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ ఇన్ సైన్స్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్' గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కొడాలి వెంకట కృష్ణారావు, హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జంగం మోహనరావు, స్కూల్ ప్రిన్సిపాల్ సాతులూరి లీనా, వైస్ ప్రిన్సిపాల్ జి.సత్యబాబు, సైన్స్ టీచర్స్ సి.హెచ్.వెంకటలక్ష్మి, జి.జ్యోతి, జె.నాగార్జున, ఫిబే, ఆర్. లక్ష్మి సాయి కుమారి, ఆషాఅజిత్, బి.ఇంద్రాక్షి పాల్గొన్నారు.

టైలర్ వృత్తినే నమ్ముకుని జీవనం



పామర్రులో నిర్వహించిన టైలర్స్ డేలో పాల్గొన్న యూనియన్ నాయకులు



కైకలూరులో హువే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దర్జీలు

పామర్రు: తాము టైలర్ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని ఆ సంఘ నాయకుడు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హువే స్థూపం వద్ద టైలర్స్ డే శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. అయితే తమకు టైలర్ వృత్తి తప్ప వేరే పనులు రాకపోవడంతో కుటుంబం గడవక పోయినా ఇదే వృత్తిలో ఉంటున్నామన్నారు. అసోసియేషన్ జిల్లా నాయకులు మాణిఖ్యాలరావు, అధ్యక్షుడు కిషోర్‌బాబు, మాజీ అధ్యక్షుడు బాజాని తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక టైలర్స్ స్ట్రీట్‌లో టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఎగురవేశారు. కుట్టుమిషన్ కనిపెట్టిన హువే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజరు, కార్యదర్శి జె. శ్రీనివాసరావు, కోశాధికారి ఎం.మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంటాడలో..

పమిడిముక్కల: మంటాడ సెంటర్‌లో టైలర్స్‌డేను శుక్రవారం నిర్వహించారు. కెనరా బ్యాంక్ మేనేజర్ వీరవల్లి నాగార్జున పతాకావిష్కరణ చేశారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పులి శ్రీనివాసరావు కుట్టుమిషన్ సృష్టికర్త హువే చిత్రపటానికి నివాళులర్పించారు. టైలర్లు రామస్వామి, రషీద్, నాగరాజు, అస్మ, గీతా, కరీమున్నీసా, స్వప్న, శైలజ పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: టైలర్స్ కుటుంబాలకు 50 సంవత్సరాలకు పింఛను అందించాలని దర్జీలు ప్రభుత్వాన్ని కోరారు. కైకలూరులో రజకుల కమ్యూనిటీ హాల్లో శుక్రవారం టైలర్స్ డేను నిర్వహించారు. ముందుగా కుట్టుమిషన్ సృష్టికర్త హువే చిత్ర పటానికి నివాళులర్పిలంచారు. సీనియర్ టైలర్స్ ఎండీ. ఉస్మాన్, శ్యామలరావు, బత్తిన రాంబాబు, గంగరాజు, తాతారావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

కైకలూరు పట్టణ నూతన టైలర్స్ కార్యవర్గ ఎన్నికల నిర్వహించారు. అధ్యక్షుడిగా మహమ్మద్ జానీ, ఉపాధ్యక్షురాలిగా ముంగర మయూరీ, సెక్రటరీగా టి.శంకర్, జాయింట్ సెక్రటరీగా రెడ్డి ముసలయ్య, ట్రెజరర్‌గా జి.గోపి ఎన్నికయ్యారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి సెంటర్‌లో టైలర్స్ డేను పురస్కరించుకుని శుక్రవారం స్థానికంగా దర్జీలు టైలర్స్ పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. శ్రీహరిపురంలో టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘ నాయకులు పలువురు మాట్లాడుతూ రోజురోజుకూ ఆదరణ తగ్గిపోతున్న దర్జీ వృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: పనులు లేక ఇబ్బందులుపడుతున్న టైలర్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ యూనియన్ మండల అధ్యక్షుడు ఆకురాతి సూర్యప్రకాశరావు కోరారు. గుడ్లవల్లేరులో టైలర్స్ డే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. టైలర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎస్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ముదినేపల్లి రూరల్: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కోమర్రులో జరిగింది. గ్రామానికి చెందిన తిరుమలశెట్టి రామకృష్ణ(38) రొయ్యల చెరువు సాగు చేసేవాడు. గురువారం రాత్రి ఏరియేటర్ల మోటార్లు ఆన్ చేయడానికి వెళ్లి విద్యుదాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రామకృష్ణకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.


వాస్తవాల ఆచరణతో విజయాలు



ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన దృశ్యం

మండవల్లి: విద్యార్థులు వాస్తవాలను ఆచరించడం ద్వారా వారు కోరుకున్న విజయాలు, ఉత్తమ మార్గం ఏర్పడుతుందని ఉమ్మడి కృష్ణా జిల్లా మానవతా కెరీర్ గైడెన్స్ చైర్మన్ డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. మండవల్లి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గుడివాడ గణేష్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్లో హెచ్ఎం పీవీఎస్ ప్రసాద్ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు శనివారం కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. గత సంవత్సరం ప్రతిభ కనబరచిన 6, 7, 8, 9 తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్, జ్ఞాపిక, ఆర్థిక ప్రోత్సాహం అందించారు.

సోషల్ మీడియా రుగ్మతలను అధిగమించాలి



అంగన్‌వాడీ కేంద్రం వద్ద సోషల్ మీడియా నష్టాలపై ప్రచారం

కైకలూరు: సమాజంలో సోషల్ మీడియా వినియోగం మంచితో పాటు అనేక రుగ్మతలకు కారణమవుతుందని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్ బాబు పేర్కొన్నారు. ఆలపాడు అంగన్‌వాడీ సెంటర్లో రెండు సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు సోషల్ మీడియా వినియోగం, మత్తు పదార్థాల వాడకం వలన కలిగే నష్టాలపై నీతోడు ఇంటిగ్రేటివ్ కౌన్సెలింగ్ సెంటర్, డాన్ బాస్కో నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో ఒక రోజు వర్క్‌షాప్ శుక్రవారం నిర్వహించారు. శేఖర్‌బాబు మాట్లాడుతూ సోషల్ మీడియాకు బానిసలై జూదం, సైబర్, ఆన్‌లైన్ గేమ్‌లకు అనేక మంది బానిసలవుతున్నారన్నారు. ఈ రకమైన సమస్యలకు ఏలూరు జిల్లా నూజివీడు మండలం పోలసానపల్లిలో ఏర్పాటు చేసిన బోస్కో డీ అడిక్షన్ కేంద్రం ఉచిత సేవలు అందిస్తోందన్నారు. వివరాలకు 94904 92020లో సంప్రదించాలని కోరారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన కూరాడ వాసులు

గుడ్లవల్లేరు: కూరాడ లాకు దిగువ ప్రాంత వాసులు తమకు తాగునీరు అందటం లేదంటూ శుక్రవారం రోడ్డెక్కి ఆందోళన చేశారు. 20రోజులుగా తమకు తాగునీరు అందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు తాగునీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, గిరడ లక్ష్మి, మోటేపల్లి స్వామి, మేడిశెట్టి కుమారి, కేతరాజు రత్నకుమారి, మేడిశెట్టి శ్యామలరావు, మోటేపల్లి బేబీ, నాగ ప్రియ, ధనలక్ష్మి, ప్రభావతి, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లకు కేరాఫ్..

మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



మొవ్వ: అక్రమ రిజిస్ట్రేషన్లకు మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిలయంగా మారిందన్న విమర్శలు మండలంలో చక్కర్లు కొడుతున్నాయి. వివరాల్లోకి వెళితే రాజధాని ప్రాంతం మంగళగిరి నుంచి జిల్లా కేంద్రం బందరు వరకు అక్రమ రిజిస్ట్రేషన్లు మొవ్వ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రధానంగా మొవ్వ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నంబర్ 932/2025లో మంగళగిరి మండల పరిధిలోని కురగల్లుగ్రామానికి చెందిన సర్వే నంబర్ 25లోని 1000 చదరపు గజాల భూమిపై అక్రమ రిజిస్ట్రేషన్, తర్వాత గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ రద్దు జరిగాయి. సేకరించిన వివరాల మేరకు ఈ స్థలానికి నిజమైన యజమాని తోట వెంకటేశ్వరరావు నాలుగేళ్ల క్రితం మరణించాడు. అతని ఆస్తిపై కన్నేసిన చందు సుధాకర్ అనే వ్యక్తి దొంగ ఆధార్ కార్డు సృష్టించాడు. తానే తోట వెంకటేశ్వరరావుని అంటూ ఆ ఆస్తిని కె.నాగేశ్వరరెడ్డికి ఈ నెల 20వ తేదీన జీపీఏ(జనరల్ పవర్ ఆఫ్ అథారిటీ) ఇస్తూ రిజిస్ట్రేషన్ చేశారు. తోట వెంకటేశ్వరరావు భార్య స్థానికుల సాయంతో మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ నెల 25వ తేదీ రాత్రి 10గంటల సమయంలో రిజిస్ట్రేషన్‌ను హడావుడిగా రద్దు చేశారు. ఇదిలా ఉండగా మంగళగిరి పరిధిలోని వెంగపూడికి చెందిన 1170 చదరపు గజాల స్థలంపై దస్తావేజు నంబరు 934/2025లో కూడా ఇదే రకమైన అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండు రిజిస్ట్రేషన్లలో యజమానుల ఆధార్ కార్డులు మార్పులు చేసి తప్పుడు ఆధార్ కార్డులు జతపరిచినా రిజిస్ట్రేషన్ సమయంలో చేసే ఆధార్ అథెంటికేషన్ (వేలు ముద్రలు వేసే సమయం)లో యజమానుల పేర్లు బదులుగా చందు సుధాకర్, అద్దంకి శ్రీనివాస్ వివరాలు వెల్లడయ్యాయి. అయినా రిజిస్ట్రేషన్ జరగాయి. ఈ రెండు రిజిస్ట్రేషన్లు గంటల వ్యవధిలో జరగడం వీటికి సాక్షులు ఒక్కరే కావడం గమనార్హం. ఆధార్ నమోదు నిర్ణీత లక్ష్యాలను పాటించకుండా మోస పూరిత విధానాలతో ఇటు వంటి అక్రమ రిజిస్ట్రేషన్లు మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్నాయని తేటతెల్లమైంది. ఇదిలా ఉంటే ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్లు ఆ కార్యాలయ పరిధిలో మరిన్ని జరిగినట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. దీనిపై సబ్ రిజిస్ట్రార్ ఎ.సత్యనారాయణను వివరణ కోరగా ప్రభుత్వ రెవెన్యూ కోసమే రిజిస్ట్రేషన్లు చేశామే తప్ప మరొటి లేదని వెల్లడించారు.

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.